


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
ఆదివారం,19 అక్టోబర్ 2025
కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా
8 పేజీలు




# జాగ్రత్తలు పాటిద్దాం

## వెలుగుల పండుగను ఆనందంగా జరుపుకుందాం



- గ్రీన్ క్రాకర్స్‌ను కాలిస్తేనే భవితకు మేలు
- పటాకులు కాల్చే సమయంలో జాగ్రత్తలు పాటించాలి
- జాగ్రత్తలు పాటిస్తూ ఘనంగా జరుపుకోవాలి : మంత్రి సుభాష్, ఉమ్మడి గోదావరి జిల్లాల కలెక్టర్లు

దీపావలి వెలుగుల పండుగను జాగ్రత్తలు పాటిస్తూ ఘనంగా జరుపుకోవాలని, కాలుష్యాన్ని నివారించేందుకు అందుబాటులో ఉన్న గ్రీన్‌క్రాకర్స్‌ను మాత్రమే కాల్చాలని పలువురు పర్యావరణవేత్తలు, ప్రకృతి ప్రేమికులు సూచిస్తున్నారు. పటాకులను కాల్చే సమయంలో పెద్దల నుంచి చిన్నారుల వరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఉమ్మడి గోదావరి జిల్లాల కలెక్టర్లు సూచిస్తున్నారు. అనుమతులులేని షాపులు,గొడౌన్లలో టపాసులు పెట్టడం నేరమని...అటువంటి వారిపై చట్టపర చర్యలు తప్పవని కలెక్టర్లు షాన్మోహన్, కీర్తి చేకూరి, మహేష్ కుమార్‌లు హెచ్చరిస్తున్నారు. దివాళీ పండుగను జాగ్రత్తలు పాటిస్తూ జరుపుకోవాలని సూచించారు. దీపావళి పండుగ సందర్భంగా ఉమ్మడి గోదావరి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు అడ్వాన్సుగా తెలిపారు.

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

- మిగతా 2 లో..



# టార్చ్ బేరర్

రామచంద్రపురం నియోజవర్గంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తూ, మరోపక్క పార్టీ కార్యకర్తలకు, మహిళలకు, అన్ని వర్గాల ప్రజలకు సేవలు చేస్తూ ప్రజల మదిలో గూడు కట్టుకుంటున్నారు. రాజకీయ పటంలో సేవకు మారుపేరుగా.. ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రిగా నిరంతరం అభివృద్ధికి పాటుపడుతున్న వాసంశెట్టి సుభాష్ కు తండ్రిగా, సీనియర్ రాజకీయ ప్రజాప్రతినిధిగా పార్టీ బాధ్యతలు సక్రమంగా నెరవేరుస్తూ ప్రజలతో మమేకమవ్వడం , వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవడం, కార్యకర్తలకు, నియోజకవర్గ ప్రజలకు 24 /7 అందుబాటులో ఉండడం... ముఖ్యంగా ఫౌండేషన్ ద్వారా వెనుకబడిన,పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలుతో వాసంశెట్టి సత్యం ఫౌండేషన్ అందరి హృదయాలకు చేరువైంది. మానవత్వం... దయాగుణం...సేవే ఆయుధాలుగా రాజకీయాల్లో నూతన ఒరవడిని, మార్పును తీసుకొచ్చి ముందుకు నడిపంచే టార్చ్ బేరర్‌లా వాసంశెట్టి సత్యం నిలిచారు అనడం అతిశయోక్తి కాదేమో.ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో కొమ్మన సతీష్ 9032209779 అందించిన క్షేత్రస్థాయి పరిశీలనాత్మక ప్రత్యేక కథనం..

- మిగతా 2 లో..

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో



- పరిచయం అవసరం లేని పేరు సత్యం వాసంశెట్టి
- ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో మకుటంలేని మహారాజు
- ఒకపక్క ఫౌండేషన్.. మరోపక్క పార్టీ బాధ్యతలు
- ఆపన్నులకు అండగా.. సమర్ధవంతమైన సేవలు
-రామచంద్రపురం నియోజకవర్గ ప్రజల సేవే ముఖ్యం
-ప్రజల విశ్వాసం గెలుచుకున్న వ్యూహకర్త...

# లేజర్ చికిత్స బహుళ ప్రయోజకరం

**– డాక్టర్ శ్రీరామ్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** లేజర్ చికిత్స విధానం ద్వారా కంటి వ్యాధితో బాధపడుతున్న రోగులకు ఎంతో మేలు చేయడానికి వీలు ఉంటుందని నయన కంటి ఆసుపత్రి అధినేత డాక్టర్ రావుల శ్రీరామ్ అన్నారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సమావేశం శుక్రవారం రాత్రి స్థానిక రోటరీ క్లబ్‌లో క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపీనాథ్ అధ్యక్షతన జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కంటి వైద్యుల అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన మరియు ఇటీవల రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా డాక్టర్ శ్రీరామ్ ను ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్.వి.ఎస్. రావు, అసిస్టెంట్ గవర్నర్ అప్పసాని కృష్ణకుమారి, క్లబ్ పూర్వ అధ్యక్షులు డాక్టర్ టీవీ బాలకృష్ణ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. క్లబ్బు సభ్యులను ఉద్దేశించి డాక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ కంటి వైద్య చికిత్స రంగంలో అనేక మార్పులు వచ్చాయని, అత్యాధునిక వైద్య పరిజ్ఞానంతో కంటి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించడమే కాక రోగులకు ఎంతో మేలు జరుగుతోందని చెప్పారు. కంటి పరీక్ష తరువాత లేజర్ ట్రీట్మెంట్ అనేది అద్దాలు లేదా కాంటాక్ట్ లెన్స్‌లను ఉపయోగించకుండా దృష్టిని మెరుగుపరచడానికి ఉపయోగించే ఒక ప్రక్రియ అన్నారు. ఈ చికిత్సలో కంప్యూటర్ సహాయంతో లేజర్ పుంజం ఉపయోగించి కార్నియా ఆకృతి మారుస్తారని వివరించారు. లేజర్ చికిత్స విధానం ద్వారా కేవలం కొద్ది సమయంలోనే కంటి ఆపరేషన్లు పూర్తి చేయవచ్చున్నారు. రోగికి ఏ విధమైన నొప్పి లేకుండా ఉంటుందని చెప్పారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్బులో సేవా భావం కలిగి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సభ్యులు ఎందరో ఉన్నారని, నాకు ఈ అదృష్టం కలిగిందని డాక్టర్ శ్రీరామ్ అన్నారు. కంటి వ్యాధిపై అశ్రద్ధ ఉండకూడదని, సకాలంలో వైద్యులను సంప్రదించడం ద్వారా కంటి రక్షణకు ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. నేడు వాతావరణ కాలుష్యంతో పాటు ఆహారపు అలవాట్లు కూడా కంటి వ్యాధులు రావడానికి ఎక్కువ ఆస్కారం ఉందని డాక్టర్ శ్రీరామ్ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు కంటి పరిరక్షణ అంశంపై అవగాహన సదస్సులతోపాటు ఉచిత క్యాంపులను కూడా నిర్వహించడం ద్వారా వారిలో కంటి పరిరక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచినవారు అవుతామని డాక్టర్ శ్రీరామ్ చెప్పారు. చిన్నతనం నుండే కంటి పట్ల శ్రద్ధ తీసుకోవలసిన అవసరాన్ని ఆయన వివరించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా లేజర్ చికిత్స విధానంలో అందిస్తున్న వైద్య సేవలను డాక్టర్ శ్రీరామ్ విపులీకరించారు.క్లబ్బు అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్బులో ప్రభుత్వ ఉత్తమ సేవా పురస్కారాన్ని గతంలో డాక్టర్ ఎస్.వి.ఎస్. రావు స్వీకరించారని నేడు డాక్టర్ శ్రీరామ్ స్వీకరించడం క్లబ్బుకి ఎంతో గర్వకారణం అని అన్నారు. సుమారు లక్ష కంటి ఆపరేషన్లను విజయవంతంగా డాక్టర్ శ్రీరామ్ నిర్వహించారని చెప్పారు.కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి డాక్టర్ సానా ప్రవీణ్, కోశాధికారి ఉదయ చక్రవర్తితో పాటు డాక్టర్ మెహర్ రావుల, చెలికాని సూర్యారావు, చోడిశెట్టి పద్దరాజు, సత్తి రవి రెడ్డి, సాంబమూర్తి పరశురామ్, లంక సాయిబాబు, మాజేటి పవన్, గోవిందరాజులు, నరహరిశెట్టి రవి కృష్ణ, చిరంజీవి రెడ్డి తో పాటు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

# రబ్బరు రైతులకు సెక్యూరిటీ ట్రైనింగ్ వర్క్ షాప్



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** మారేడుమిల్లి మండలం పూజారిపాకలు గ్రామంలో రబ్బరు సొసైటీ ఆఫీసు వద్ద సెంటర్ ఫర్ ట్రైబల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్, ఫౌండేషన్ ఫర్ ఎం.ఎస్.ఎం. ఈ క్లస్టర్స్ ఆధ్వర్యంలో ఎం.ఎస్.ఎం. ఈ క్లస్టర్స్ రిజిస్ట్రేషన్ సభ్యులకు సైబర్ సెక్యూరిటీ ట్రైనింగ్ వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా క్లస్టర్స్ సీనియర్ మేనేజర్ ఎం.వి.రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ క్రైమ్ పెరిగిపోయినందున కేసులు అత్యధికంగా నమోదు అయ్యాయి బ్యాంక్ యజమాని, లేదా పోలీసు అని ఓ.టి.పి చెప్పడం ద్వారా లేదా హాక్ చేసి అకౌంట్‌లో ఉన్నటువంటి డబ్బు వారికి జమ అవుతున్నాయి. అలాగే పోలీస్ వారికి పిర్యాదు చేసిన కూడా ఆధారాలు లేనందున ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎవరు ఆధార్ కార్డు, నంబర్ ఓటిపి లు చెప్పడం ద్వారా అనేక నష్టాలు జరుగుతున్నాయి అని, సైబర్ సెక్యూరిటీ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా అమాయక గిరిజనులు, యువత మోసపోతున్నారని వివరించారు. ఎం.ఎస్.ఎం. ఈ క్లస్టర్స్ స్టేట్ కోఆర్డినేటర్ షేక్ అబ్దుల్ ముజీబ్ రబ్బర్ రైతులు, బ్యాంక్ ఖాతా దారులు వాట్సప్ ద్వారా లింక్‌లు పెట్టికే ఓపెన్ చేస్తే ఖాతాలో ఉన్న డబ్బుకు మొత్తం హాక్ చేసి డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కన్వీనర్ సి.టి.ఆర్. సంస్థ అధ్యక్షులు డా.రాజ్ కుమార్ రెడ్డి పల్లాల, కోఆర్డినేటర్ శ్యామ్ కుమార్, సెక్రటరీ కర్రి సన్యాసి రెడ్డి,రబ్బర్ ఇండస్ట్రీ డైరెక్టర్ కత్తుల రాంబాబు రెడ్డి, కత్తుల వెంకటలక్ష్మి మాజీ సర్పంచ్, మాజీ ఎం.పీ.టీ.సీ, గొర్లె అనిల్ కుమార్, గొర్లె మురళి మాజీ సర్పంచ్, కదల మొట్టి రెడ్డి, కదల నారాయణరెడ్డి, కె.విజయసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితులకు రూ.1100 కోట్లు

**– మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు సహాయ పునరావాస ప్యాకేజీ అమలు కొరకు రాష్ట్ర ఆర్థిక శాఖ రూ.1100 కోట్లు విడుదల చేసిందని రంపచోడవరం మాజీ సీనియర్ శాసనసభ్యులు శీతంశెట్టి వెంకటేశ్వరరావు శనివారం విలేకరులకు తెలియజేసారు. కేంద్ర ప్రభుత్వం అడ్వాన్స్ గా ఇచ్చిన నిధులలో మిగిలి ఉన్న రూ.1800 కోట్ల నుంచి ఈ మొత్తాన్ని ప్రాజెక్టు ప్రత్యేక ఖాతాకు జమ చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలవరం నిర్వాసితుల సమస్యలపై పలు దఫాలుగా రాష్ట్ర నీటిపారు దల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో పాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ లను ఈ సందర్భంగా పలుసార్లు కలవడం జరిగిందని శీతంశెట్టి గుర్తు చేశారు. ప్రాజెక్టు తొలిదశలో 41.15 మీటర్ల కా%శీ%టూరులోని నిర్వాసితులకు పరిహారం చెల్లించేందుకు ఇంచుమించుగా సరిపోతుందని జలవనరుల శాఖ చెబుతుందని ఆయన పేర్కొన్నారు. మరో రూ. 100 కోట్లు ఇస్తే పూర్తిగా నిధులు జమ చేయవచ్చునని అధికారులు అంటున్నారని ఆయన వివరించారు. గత ఏడాది రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన కొత్తలో దాదాపు రూ.1000 కోట్లు సహాయ పునరావాసం కింద నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసారన్నారు. ఖాతాల్లోకి డబ్బు పడిన సమాచారం బ్యాంకు నుంచి వచ్చిన మెసేజ్ ద్వారా తెలుసుకుని నిర్వాసితులు ఆనందంతో సంబరాలు చేసుకున్నారన్నారు. ప్రస్తుతం విడుదలైన రూ. 1100 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో ఒకేసారి డబ్బులు వేయడంతో పాటు నిర్వాసితులతో ఆనందం పంచుకుంటూ వారితో ఒక సభ నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు యోచిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో పలుదపాలు సమావేశ మైయ్యారని శీతంశెట్టి గుర్తు చేశారు. పోలవరం ప్రాజెక్టును అనుకున్న సమయం ప్రకారం ముందుగా పూర్తి చేయాలని దృఢ సంకల్పంతో ప్రభుత్వం ఉందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు దృశ్య ముందస్తుగా నిధులు ఇవ్వాలని సీఎం చంద్రబాబునాయుడు అభ్యర్థించడం, ప్రధాని మోదీ సహాయం అందించడంతో కేంద్ర ప్రభుత్వం రూ.12 వేల 157 కోట్లు మంజూరు చేయగా ఇప్పటికే రూ.5,052 కోట్లు విడుదల చేసిందని మాజీ శాసనసభ్యులు చేతన వెంకటేశ్వరరావు మరోసారి గుర్తు చేశారు.

## సిఐటియు మండల సమావేశం



గండేపల్లి, మేజన్ న్యూస్ : సిఐటియు మండల మహాసభ వై శ్రీనివాసరెడ్డి అధ్యక్షత గండేపల్లి సిఐటి ఆఫీస్ నందు జరిగినది. ఈ మహాసభకు జిల్లా నుండి సిఐటి ఉపాధ్యక్షురాలు. చంద్రావతి గారి హాజరయ్యారు. మండలంలోని ఆశ వర్కర్స్ అంగన్వాడి బిల్లింగ్. అలాగే వివో ఏ రంగాల నుండి కార్మికులు హాజరయ్యారు ఈ మహాసభలో ఈ మూడు సంవత్సరాల కాలంలో. జరిగిన పోరాటాల అనుభవాలు. సిఐటియు కార్యదర్శి నొక్కు లలిత ప్రవేశపెట్టారు. మహాసభ కార్మికులకు కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు అమలు చేయాలని స్కీం వర్కర్స్ ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పెంచిన పనిగంటలు తగ్గించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్మానంలో ప్రవేశ పెట్టడం జరిగింది. సభ ఆమోదించడం జరిగింది సిఐటియు . చంద్రావతి గారు మాట్లాడుతూ కార్మికులంతా ఏకమై ఐచర్‌తో పోరాడి సమస్యలు పరిష్కరించడం కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ మహాసభ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల కన్వీనర్‌గా నొక్కు లలిత. కో కన్వీనర్‌గా శ్రీనివాసరెడ్డి కమిటీ సభ్యులుగా. శాంతి. దేవి. విష్ణు లక్ష్మి జ్యోతి జి శ్రీహరి. ఎన్ సత్యనారాయణ. లక్ష్మణ్. రాజేశ్వరి కృష్ణవేణి. శ్రీనివాస్. వెంకటేశ్వ రరావు కమిటీ సభ్యులను ఎన్నికవ్వడం జరిగింది.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలకు జగ్గంపేట నుండి తరలిన టిడిపి శ్రేణులు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా జెడ్ రాగంపేట పరిణయ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ వేడుకలకు జగ్గంపేట మండలం నుండి వేలాదిగా కూటమి నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. జగ్గంపేట టౌన్ టిడిపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, కొత్త కొండబాబు, రాయి సాయి, వేములకొండ జోగారావు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, పీల మహేష్, నండ్ల చిరంజీవి, వెలిశెట్టి బుజ్జి, బాలాజీ రెడ్డి, కోడూరి రమేష్, ముక్క పాలు బాబు, నలమాటి ఆనంద్, వైభోగుల కొండబాబు యాదవ్, వైభోగుల శ్రీనివాస్ యాదవ్, జగ్గంపేటలోని వివిధ సంఘాల నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పర్యాటక అభివృద్ధి కొరకు స్థలాల పరిశీలించిన ఐటీడీఏ పీవో స్మరణ్ రాజ్



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఏజెన్సీలోని పర్యాటక అభివృద్ధికి, పర్యాటకుల సౌకర్యార్థం రంపచోడవరం ఐటీడీఏ పీవో స్మరణ రాజ్ స్థలాలను పరిశీలించడం జరిగింది. శనివారం జాతీయ రహదారి 516ఈ ని అనుకొని ఉన్న జడ్డంగి, సింగం పల్లి, తదితర గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములను ఆయన పరిశీలించారు. ఈ ప్రాంతాల్లో పర్యాటకం అభివృద్ధి చేస్తే గిరిజనులకు ఉపాధి అవకాశాలు వస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మేరకు సేకరించిన భూములు వివరాల నివేదికను ప్రభుత్వానికి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. పిఓ వెంట స్థానిక తహసిల్దార్ అల్లు సత్యనారాయణ, వీఆర్వోలు, సర్వేయర్లు ఉన్నారు.

# కొత్తపల్లి అగ్రహారం.. కాపవరం రహదారి శంకుస్థాపన

- మంత్రి దుర్గేష్ చేతుల మీదగా శంకుస్థాపన కార్యక్రమం
- గ్రామాల అనుసంధాన రహదారుల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి : మంత్రి దుర్గేష్
- రూ.1 కోటి 72 లక్షల నిధులతో చేపట్టిన ఈ రోడ్డు నిర్మాణం వల్ల మూడు గ్రామాల ప్రజలకు సౌకర్యం



**పెరవలి, మేజర్ న్యూస్ :** గ్రామాల అనుసంధాన రహదారుల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. పెరవలి గ్రామంలో జాతీయ రహదారి నెం16 నుండి కొత్తపల్లి అగ్రహారం గ్రామం మీదుగా కాపవరం వెళ్ళు రహదారి విస్తరణ మరియు సిసి రోడ్డు నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమానికి అక్టోబర్ 18వ తేదీ శనివారం మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పనలో ప్రాధాన్యతక్రమంలో ముందుకు వెళ్తున్నామని గత ప్రభుత్వ హయాంలో రోడ్లన్నీ ధ్వంసమైనప్పటికి గత ప్రభుత్వ పెద్దలు పట్టించుకోలేదని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే గుంతల రోడ్లను తక్షణమే మరమ్మతులు చేయించామని తదుపరి ఒక్కొక్క రోడ్డుకు అనుమతులు మంజూరు చేయిస్తున్నామని అన్నారు. నాబార్డు నిధులు ఒక కోటి 72 లక్షలతో చేపట్టిన ఈ సిసి రోడ్ నిర్మాణం 18 అడుగుల వెడల్పు సిసి రోడ్డు నిర్మాణం జరుగుతుందని రెండువైపులా మూడు అడుగుల చొప్పున రోడ్డు మార్జిన్‌తో సౌకర్యవంతంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకురాలు కార్పొరేషన్ చైర్మన్ ప్రియా సౌజన్య, రోడ్ కాంట్రాక్టర్ ఎస్వీఆర్ కన్స్ట్రక్షన్స్ రంగారావు, కొత్తపల్లి గ్రామ సర్పంచ్ బండారు వెంకటరమణ సాయిబాబు, ఎంపీపీ కార్చెర్ల సీతారాం ప్రసాద్, పెరవలి మండల తెదేపా అధ్యక్షుడు అతికాల కృష్ణమ్మ, జనసేన పార్టీ అధ్యక్షుడు పిప్పర రవికుమార్, పెరవలి సర్పంచ్ గంగోలు సీతమ్మ జోసెఫ్, నల్లా కులవారిపాలెం సర్పంచ్ నల్లాకుల వెంకటేశ్వర రావు (కోటా శ్రీను), పొప్పుప్పు నాగేశ్వరరావు, ఉలుసు సౌజన్య, తులా చినబాబు, సలాది కృష్ణమూర్తి, సలాది శ్రీహరి, బొడ్డు రామాంజనేయులు, నాగిరెడ్డి నాగేశ్వరరావు, ఖండవల్లి సొసైటీ చైర్పర్సన్ భూపతిరాజు రవివర్మ ,కాపవరం సొసైటీ చైర్ పర్సన్ నందిప శ్రీనివాస చక్రవర్తి, కొత్తపల్లి గ్రామ టిడిపి నాయకులు ఐటిడిపి అధ్యక్షులు అబ్బిశెట్టి సత్తిరాజు, మండల తెలుగు యువత అధ్యక్షులు బండారు సత్యం, దొరస్వామి, కోటిపల్లి మురళీకృష్ణ, ఎంపీటీసీ రాపాక ప్రమీల రాణి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీడీవో కేయుఆర్ఎల్ పద్మజ, ఎమ్మార్వో కే నిరంజన్, పంచాయతీ ప్రాజెక్ట్స్ డిఈ పి శ్రీనివాసరావు, ఏఈ ఎం అగస్టీన్ ఇతర అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిడదవోలు నియోజకవర్గంలోని నిరుద్యోగ మహిళలకు శుభవార్త

- జూట్ బ్యాగ్‌లు, కుట్టు తయారీ శిక్షణా తరగతులకు నిరుద్యోగ మహిళలకు ఆహ్వానం
- అక్టోబర్ 23న నిడదవోలులోని మంత్రి కందుల దుర్గేష్ క్యాంపు కార్యాలయంలో అవగాహన సదస్సు
- యూనియన్ బ్యాంక్ సహకారంతో త్వరలోనే నిష్ణాతులైన శిక్షకుల నేతృత్వంలో జ్యూట్ బ్యాగ్, కుట్టు తయారీలో ఔత్సాహిక మహిళలకు శిక్షణ
- శిక్షణా కాలంలో ఉచిత భోజన సౌకర్యం సదుపాయం
- ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఔత్సాహిక మహిళలకు మంత్రి కందుల దుర్గేష్ కార్యాలయం సూచన
- నిడదవోలు నియోజకవర్గంలోని నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కల్పన, ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తామని తెలిపిన మంత్రి కందుల దుర్గేష్



**నిడదవోలు, మేజర్ న్యూస్ :** నిడదవోలు నియోజకవర్గంలోని నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కల్పించి, ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. అక్టోబర్ 23న నిడదవోలులోని మంత్రి కందుల దుర్గేష్ క్యాంపు కార్యాలయంలో యూనియన్ బ్యాంక్ సహకారంతో జ్యూట్ బ్యాగ్, కుట్టు తయారీలో శిక్షణ ఇచ్చే అంశంపై అవగాహన సదస్సు ఉంటుందని శనివారం మంత్రి దుర్గేష్ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. నిష్ణాతులైన శిక్షకులచే క్యాంపు కార్యాలయంలోని మొదటి అంతస్థులో శిక్షణా తరగతులు నిర్వహిస్తామని, శిక్షణా కాలంలో ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తామని స్పష్టం చేసింది. శిక్షణలో భాగంగా మహిళలకు యూనిఫామ్స్, కిట్ అందిస్తామని వెల్లడించింది. ఔత్సాహిక మహిళలు అవగాహన సదస్సుకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించింది. రిజిస్ట్రేషన్, ఇతర వివరాల కోసం 9347651157, 98481 66644 నంబర్ లను సంప్రదించాలని తెలిపింది. రిజిస్ట్రేషన్ కోసం 4 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ తీసుకురావాలని పేర్కొంది.

# కానూరు సొసైటీలో రైతులకు డివిడెంట్లు పంపిణీ

- ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి దుర్గేష్
- 3249 మంది సభ్యులకు షేరు దనంపై రూ 22.97 లక్షల డివిడెంట్ పంపిణీ



**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు విశాల సహకార పరపతి సంఘంలో అక్టోబర్ 18 వ తేదీ శనివారం వాటాదారులకు డివిడెంట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల బలోపేతానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రైతులకు కావలసిన అన్ని రకాల ఎరువులు, పురుగుమందులను లాభాపేక్ష లేకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా అందిస్తున్నామని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు. సొసైటీల ద్వారా ధాన్యం కొనుగోలు నిష్పక్షపాతంగా జరుగుతుందని ఆయన అన్నారు. కానూరు విశాల సహకార పరపతి సంఘం రైతుల సేవలో ముందుంటుందని ఇప్పుడు చైర్పర్సన్‌గా పనిచేస్తున్న వాకలపూడి వీర్రాజు సమర్థవంతమైన నాయకుడని ఆయన నాయకత్వంలో కానూరు సొసైటీ అభివృద్ధిలో పరుగులు పెడుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. కానూరు విశాల సహకార పర్పస్ సంఘం పరిధిలో కానూరు, కానూరు అగ్రహారం, ఉసులుమర్రు, నడిపల్లి, గ్రామాలకు చెందిన 2234 మంది సభ్యత్వం కలిగి ఉన్నారు. 2019-20 సంవత్సరం నుండి 2023-24 సంవత్సరం వరకు 3249 మంది మెంబర్లకు 34% చొప్పున షేరు దనంపై డివిడెంట్ గా రూ 22.97 లక్షల రూపాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కానూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు వాకలపూడి వీర్రాజు, డైరెక్టర్లు కూనపురెడ్డి రత్నకుమారి, ఆరేపల్లి వీర వెంకట సత్యనారాయణ,తూర్పుగోదావరి జిల్లా సహకార అధికారి ముళ్ళపూడి వెంకటరమణ, అగ్రికల్చర్ ఎడి చింతల శ్రీనివాస్, కానూరు సర్పంచ్ భావన మధుపూర్ణ చందు, వైస్ ఎంపీపీ మత్తాల ఉషారాణి, కానూరు గ్రామ తెదేపా అధ్యక్షుడు ముళ్ళపూడి రాజేంద్రప్రసాద్, జనసేన పార్టీ అధ్యక్షుడు రంకిరెడ్డి ప్రసాద్, మండల తెదేపా అధ్యక్షుడు అధికాల కృష్ణమ్మ, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు పిప్పర రవికుమార్, డీసీఎంఎస్ మాజీ అధ్యక్షులు భూపతి రాజు రవివర్మ, అనపర్తి సాంబమూర్తి, జజ్జవరపు వెంకటేశ్వరరావు, కోలా సీతయ్య నాయుడు కానూరు సొసైటీ కార్యదర్శి బొబ్బిలిబలరామకృష్ణ,సిబ్బందిరైతులు,నాయకులు పాల్గొన్నారు.

## శనీశ్వర ఆలయానికి పోటెత్తిన భక్తులు

- శనిత్రయోదశి సందర్భంగా ప్రత్యేక పూజలు



**కొత్తపేట,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర (శనేశ్వర)స్వామి వారి దేవస్థానంలో శనివారం శని త్రయోదశి సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. శని దోషాలు,ఏలినాటి శని,అష్టమ శని,అర్ధాష్టమ శనితో ఇబ్బంది పడే వారు శని త్రయోదశిన శనీశ్వరుడిని పూజిస్తే శుభ ఫలితాలు ఉంటాయని భక్తుల నమ్మకం. తెల్లవారుజాము నుండి భక్తులు తమ శనిదోష నివారణ కోసం ప్రత్యక్ష,పరోక్షంగా పూజలు చేశారు. స్వామి వారికి ప్రాతఃకాల అర్చన నిర్వహించి,అనంతరం భక్తులచే తైలాభిషేకాలు,సర్వ దర్శనములు జరిపించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సహాయకమిషనర్, కార్య నిర్వహణాధికారి దారపురెడ్డి సురేష్ బాబు ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా తైలాభిషేకముల ద్వారా రూ. 7,85,700,ఆన్లైన్ పరోక్ష పూజలు ద్వారా రూ. 3,94,400 అలాగే అన్న ప్రసాదం విరాళాలుగా రూ. 75,095 ఆదాయం వచ్చినట్లు ఆయన తెలియజేశారు.

## మృతుల కుటుంబాలకు త్వరలోనే నష్ట పరిహారం

- ఎమ్మెల్యే నల్లమిల్లి



**అనపర్తి, మేజర్ న్యూస్ :** డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, వి.సావరంలో నిర్వహిస్తున్న గణపతి గ్రాండ్ ఫైర్ వర్క్‌లో జరిగిన బాణా సంచా అగ్ని ప్రమాదంలో మృతి చెందిన అనపర్తి సావరానికి చెందిన కురుపూడి జ్యోతి, పెంకే శేషారత్నం కుటుంబాలకు ప్రభుత్వ నుండి వచ్చే పరిహారము త్వరలోనే వస్తుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తి సావరంలోని జరిగిన మృతుల దశ దిన కర్మకు ఎమ్మెల్యే హాజరై వారి చిత్రపటాలకు పూల మాలవేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దురదృష్టవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం చాలా దురదృష్టకరమని, మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. మృతిచెందిన వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి, వారి కుటుంబాలకు ధైర్యాన్ని, భరోసాన్నీ ఇచ్చారు. బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం రెండు మూడు రోజుల ఆర్థిక సహాయం ప్రకటిస్తుందని ఎమ్మెల్యే అన్నారు.

## ప్రతీ ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- డిఎల్‌పిఓ ఎం.బాలామణి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతీ నెల 3వ శనివారం నిర్వహించే స్వచ్ఛంధ్ర కార్యక్రమం పెద్దాపురం మండలం, కట్టమూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ దిమ్మల పుష్పరత్నం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పెద్దాపురం డిఎల్‌పిఓ ఎం.బాలామణి పాల్గొని మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తమ ఇంటితో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛ గాలి కోసం మొక్కలు పెంచుకోవాలని, ఆరోగ్యమైన జీవనం కొనసాగించాలని, ఆమె తెలిపారు.

దీనిలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. దీనికి ముందుగా స్వచ్ఛంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరావు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, పలువురు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో "సత్యం వాసంశెట్టి" ఫౌండేషన్

## సేవే లక్ష్యం..ప్రజలే ముఖ్యంగా..
## సాయంలో ఆయనకు ఆయనే సాటి

**తొలి ఎమ్మెల్యే...తొలిమంత్రిగా ఆయన కుమారుడు సుభాష్ ఎనలేని సేవలు**
**నియోజకవర్గంలోని ప్రజల గుండెల్లో కొలువైన వాసంశెట్టి కుటుంబం**







ఉమ్మడి గోదావరి జిల్లాల
సూర్య బ్యూరో కొమ్మనసతీష్

రామచంద్రపురం నియోజవర్గంలో ఆయన పేరు వింటే.. అందరికీ గౌరవం.. ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆయన పేరే తలచుకుంటారు.. కష్టంలోఉన్నారనితెలిస్తేచాలు.. వెంటనేఅక్కడ వాలిపోతారు.. అంతేకాదు.. తమకు తోచిన ఆర్థికసహాయం చేసిమీకుఅండగా మేమున్నామంటూ..కొండంతభరోసాఇస్తారు.. పేదరికం కారణంగా ఏఒక్కవిద్యార్థిచదువు ఆగకూడదనే గొప్ప సంకల్పంతో తన పేరు మీదనే ఒక ఫౌండేషన్ స్థాపించివందలాదిమంది నిరుపేద విద్యార్థుల చదువుకు..నిరుద్యోగుల జీవితాలలోఉద్యోగ,ఉపాధితోవెలుగులు చూపిస్తున్నారు .దీనులైన అభాగ్యులకోసం..వితంతు మహిళల కోసం..ఉపాధిలేని మహిళల కోసం వృత్తి విద్యాశిక్షణ ఇప్పించి..వారి భవిష్యత్తుకు, ఆర్థిక పరిపుష్టి సాధించేదిశగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు.. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, మహిళలకు నిత్యం అందుబాటులో ఉంటూ పార్టీని,ప్రభుత్వంకార్యక్రమాలను ప్రజలముంగిట చేరుస్తున్నారు.ఆయన ఎవరో కాదు... సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, మన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టిసత్యం. ఆయన ముఖంపై చెరగని చిరునవ్వు... చెప్పే మాటలలో స్పష్టత.. చేసేపనుల్లో నిజాయితీ..స్పష్టంగా కనిపిస్తాయి. ఎవరు ఏ సమస్యతో వచ్చిన కాదనకుండా సహాయం చేయడం ఆయన కు వెన్నతో పెట్టిన విద్య.సమస్యను సావధానంగా విని పరిష్కారానికి భరోసా ఇస్తారు. మాట ఇస్తేచేసే తత్వం ఆయనిది. రాజకీయంగా కూడా తన కుమారుడు రాష్ట్రకార్మికశాఖమంత్రి వాసంశెట్టి సుభాష్కు ఎప్పుడు కొండంత అండగా ఉండి,తన రాజకీయ అనుభవంతో పార్టీ అభివృద్ధికి పలుసూచనలు సలహాలు అందిస్తుంటారు.మరోపక్క ప్రజలకష్టాలపట్ల మానవీయత కనబరుస్తున్నారు.








### సాయంలో ఆయనకు ఆయనే సాటి...మేటి

తనను నమ్మివచ్చిన ప్రజలను తన సొంత కుటుంబ సభ్యులుగా భావించి అండగా నిలబడతారు వాసంశెట్టి సత్యం.వారికి ఏకష్టమొచ్చినా స్పందిస్తారు. చేయూత అందిస్తారు. కుటుంబ సభ్యులు సైతం ఆయన బాటలోనే నడుస్తూఅందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. వాసంశెట్టి సత్యంతో పాటు ఆయన కుమారుడు రాష్ట్ర మంత్రి సుభాష్, ఇతర కుటుంబ సభ్యులు సైతం నియోజకవర్గ ప్రజలను "తమసొంత ఫ్యామిలీ" అన్నట్టుగా భావించి సేవలందించేందుకు అడుగులేస్తున్నారు. నియోజకవర్గ పార్టీ కేడర్కు అండగా ఉంటూ వాసంశెట్టి సత్యం తలలోనాలుకలా వ్యవహరిస్తున్నారనే గొప్పపేరుసొంతం చేసుకున్నారు.

ఒకవైపు తనయుడు మంత్రి హోదాలో బిజీగా ఉంటున్నప్పటికీ వాసంశెట్టి సత్యంమాత్రం నియోజకవర్గానికే అంకితమై ప్రజల కష్టాల్లో పాలు పంచుకుంటున్నారు. ఇది గిట్టని ప్రత్యర్థులు సత్యంపై లేనిపోని విమర్శలు చేస్తున్నప్పటికీ వాటిని బేఖాతరు చేస్తూ తన పని తాను చేసుకుంటూ సుభాష్ కు కొండంత అండగా నిలుస్తున్నారు. సత్యం వాసంశెట్టి పౌండేషన్ ద్వారా ఎన్నో కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు చేరువకావడాన్ని ప్రత్యర్థులు జీర్ణించుకోలేక పోతున్నారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో జాబ్ మేళాలు నిర్వహించడం ఒక సంచలన ప్రభంజనం .ఇప్పటివరకు దాదాపు 30 జాబ్ మేళాలు నిర్వహించి ఎందరో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించారు. అంతేకాదు గూడులేని నిరుపేదలకు తన సొంత నిధులతో ఇళ్ళు కట్టించారు.

చదువును మధ్యలోనే ఆపేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించి కార్పొరేట్ విద్యను అందించడంలో సత్యం కుటుంబ సభ్యుల పాత్ర ఎంతోఉంది.125మంది నిరుపేద విద్యార్థులను దత్తత తీసుకుని చదివిస్తూ తన ఉదారతను చాటుకున్నారు.





### మానవత్వం..దయాగుణం ఆయన ఆయుధాలు

ప్రజలే ముఖ్యమని.. సేవే లక్ష్యంగా ముందుకు సాగిపోతున్నారు సత్యం వాసంశెట్టిపౌండేషన్ చైర్మన్ సత్యం.ముఖ్యంగామహిళలు, వితంతువులు, నిరుద్యోగులు, దివ్యాంగులు,అనాథలు,వృద్ధులుపట్ల ప్రేమ, దయాగుణం చూపిస్తూసత్యంవాసంశెట్టి ఫౌండేషన్ద్వారా వ్యక్తిగతంగా ఆదుకుంటూ.. ఆర్థిక సాయం అందిస్తూ.. తన ప్రేమని వెల్లడి చేస్తున్నారు. అన్ని వర్గాల ప్రజల మనసులు గెలుచుకున్న 'మా రాజు' గా పేద ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నారు. మానవత్వమే అసలైన దైవ తత్వమని బలంగా నమ్మే మంచి మనిషి మన సత్యం. రామచంద్రపురం నియోజవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిత్యం పరితపిస్తున్న వాసంశెట్టి సత్యం గారికి జన్మదిన శుభాకాంక్షలు. అయన ఉన్నత ఆశయాలు, లక్ష్యాలు, ప్రజలకు సేవ చేయాలనే మంచి మనసుకి మనం కూడా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుదాం.

# రూ.15 కోట్లతో త్వరలోనే నిడదవోలులో అద్భుతమైన రోడ్ల నిర్మాణం

**- మంత్రి కందుల దుర్గేష్**

**నిడదవోలు,మేజర్‌న్యూస్ :** రూ.15 కోట్లతో త్వరలోనే నిడదవోలులో అద్భుతమైన రోడ్ల నిర్మాణం చేపట్టి వాహనదారులకు కష్టాల నుండి విముక్తి కలిగిస్తామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ.1.70 కోట్ల నాబార్డు నిధుల సాయంతో జాతీయ రహదారి 16 నుండి కొత్తపల్లి అగ్రహారం మీదుగా కాపవరం పోవు రహదారి నిర్మాణానికి మంత్రి కందుల దుర్గేష్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిడదవోలు నియోజకవర్గంలో రూ.8 కోట్లతో కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించిందని అదే విధంగా మరో 7.34 కోట్ల నాబార్డు నిధుల సాయంతో కొత్త రోడ్ల నిర్మాణాలు చేపడుతామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రోడ్లు బాగుంటేనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని విశ్వసించి ప్రస్తుతం శంకుస్థాపన చేసిన రహదారితో పాటు రూ.1.50 కోట్లతో కానూరు నుండి నడిపల్లి కోట, రూ.1.45 కోట్లతో సింగవరం నుండి నందమూరు, తాళ్లపాలెం మీదుగా నిడదవోలు మండలం వరకు, రూ.2.69 కోట్లతో ఉండ్రాజవరం మండలంలోని పైడిపర్రు నుండి సత్యవాడకు వెళ్లే రహదారుల నిర్మాణం చేపట్టాలని సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆర్ అండ్ బి మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డిని కలిసి ప్రతిపాదనలు పెట్టానని ఈ మేరకు ఈ రోడ్లకు అనుమతులు మంజూరు కావడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. మూడు గ్రామాలను కలిపే ఈ రోడ్డును త్వరలోనే అద్భుతంగా తీర్చిదిద్దుతామన్నారు. తాను ప్రతిపాదనలు పెట్టిన 4 రహదారులకు ఇప్పటికే అగ్రిమెంట్లు పూర్తయ్యాయని, పరిపాలన అనుమతులతో పాటు ఆర్థిక అనుమతులు లభించాయని, కాంట్రాక్టర్లను లిస్ట్ చేశామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ఈ 4 రోడ్లను త్వరితగతిన ప్రారంభించుకుందామని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ నాబార్డు, రిజర్వ్ బ్యాంక్, కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిధులు సమీకరించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు.



పెరవలి నుండి నిడదవోలు వెళ్లే రహదారిపై గుంతల పూడ్చివేత కార్యక్రమం చేపట్టినప్పటికీ కొంత డ్యామేజ్ జరిగిందని, మళ్లీ ఈ రహదారిని ప్రాధాన్యత క్రమంలో తీసుకొని త్వరితగతిన మరమ్మత్తులు చేపట్టాలని ఆర్ అండ్ బీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్‌ను ఆదేశించానన్నారు. దీపావళి పండుగ అనంతరం వర్షాలు ముగిసిన వెంటనే రోడ్డు మరమ్మతు ప్రక్రియను చేపడతామని వారు తెలిపినట్లు మంత్రి దుర్గేష్ వివరించారు. వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అధికారులను ఆదేశించారు. ఇదే రహదారిలో మధ్యలో కొంత దూరం బాగోలేకపోతే రూ. కోటితో సిమెంట్ రోడ్డు వేయిస్తున్నామన్నారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో పాఠశాలల్లో డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామని మంత్రి దుర్గేష్ తెలిపారు. డిప్యూటీ సీఎం సూచనల మేరకు సీఎం చంద్రబాబునాయుడు డొక్కా సీతమ్మ పేరును మధ్యాహ్న భోజన పథకానికి అంగీకరించినట్లు మంత్రి దుర్గేష్ గుర్తు చేశారు. ఈ ఏడాది నుండి సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తామన్నారు.
ఈ కార్యక్రమంలో డి.సి.ఎం.ఎస్ చైర్మన్ భూపతి రాజు రవి వర్మ, సర్పంచ్ బండారు వెంకటరమణ సాయిబాబా, ప్రాజెక్టు ఇంప్లిమెంటేషన్ యూనిట్ డిఈఈ పి. శ్రీనివాస్, జేఈ ఎంఎం ఆల్ ట్రీ న్, కే. ప్రసాద్, ఎమ్మార్వో నిరంజన్, ఎంపీడిఓ కె.వి.ఆర్ పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

## ఫోర్క్ రాస్ ఫెస్ట్‌లో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ

**- క్విజ్ పోటీలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల మైక్రో బయాలజీ విద్యార్థులు ఫోర్క్ రాస్ ఫెస్ట్ క్విజ్‌లో చక్కని ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి బహుమతులు సాధించారని ఆదిత్య డిగ్రీ మరియు పీ.జిక ళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్ నాయుడు తెలియజేశారు. పైడా కళాశాల నిర్వహించిన ఫోర్క్ రాస్ ఫెస్ట్‌లో ఆదిత్య డిగ్రీ కళాశాల మైక్రో బయాలజీ విద్యార్థులు పాల్గొన్నారు. క్విజ్ పోటీలలో మైక్రో బయాలజీ తృతీయ సంవత్సర విద్యార్థులు సిహెచ్ జాహ్నవి, బి ఎస్తేర్ ప్రహర్షిత , ఐ జ్యోష్ణ ప్రియ ప్రథమ స్థానాన్ని సాధించారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, విద్యార్థులు పోటీ పరీక్షలకు హాజరవడానికి ఇలాంటి పోటీలు ఉపయోగపడతాయని అన్నారు. విజేతలను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, మైక్రో బయాలజీ ఆధ్యాపకులు వి అనిల్, డి మాధవి రత్న ప్రియ, సుభాషిని అభినందించారు.

# దీపాల వెలుగులో దీపావళి

**- నిబంధనల ప్రకారం జరుపుకోండి**
**- ఆనందంగా గడపండి -అనపర్తి ఎస్సై శ్రీను నాయక్**



**అనపర్తి,మేజర్‌న్యూస్ :** దీపావళి రోజున కుటుంబ సభ్యులందరూ కలిసి ఆనందంగా, సంతోషంగా ఇంటిముందు దీపాలు వెలిగించుకుని, దీపాల వెలుగులో దీపావళి జరుపుకోవాలని, బాణాసంచా కాల్చే విషయంలో నిబంధన ప్రకారం నడుచుకోవాలని దీపావళిని ఆనందంగా గడుపుకోవాలని అనపర్తి ఎస్సై శ్రీను నాయక్ అన్నారు. దీపావళి రోజున విచ్చలవిడిగా బాణాసంచ కాల్చడం వల్ల పర్యావరణం దెబ్బతింటుందని, పరిసర ప్రజలు అనారోగ్యానికి గురవుతారనిఅన్నారు.ప్రజల అవగాహన కలిగి ఉండాలని అనపర్తి పురవీధుల్లో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. దీపాలు ముద్దు ప్లాస్టిక్‌తో కూడిన బాణాసంచ వద్దు, పర్యావరణ పరిరక్షణకు మనందరి బాధ్యత అని నినాదాలు చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై శ్రీను నాయక్ అన్నారు.

## దీపావళి పండుగ ప్రశాంతంగా జరుపుకోండి

**- సిఐ టీ.గణేష్**



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహకిషోర్ ఆదేశాల మేరకు మన తూర్పుగోదావరి జిల్లాలో ఉన్నటువంటి ప్రజలందరూ రాబోయే దీపావళి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ధవళేశ్వరం సిఐ టి. గణేష్ సూచించారు. దీనిలో భాగంగా ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ బాలికా ఉన్నత పాఠశాల విద్యార్థులతో ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ నుండి బ్యారేజ్ వరకు ర్యాలీ జరిపారు. అనంతరం విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ గణేష్ మాట్లాడుతూ ప్రజలందరూ దీపావళి పండుగను శబ్ద కాలుష్యం లేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినులు ఉపాధ్యాయులు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

**- పొల్యూషన్ తగ్గించి మొక్కలు నాటడమే లక్ష్యం**
**- డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్**





**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని స్వర్ణాంధ్ర-స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. రంపచోడవరం డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో స్థానిక అధికారులు స్కూల్ విద్యార్థులు, బైక్ ర్యాలీ నిర్వహించారు.తొలితగా జిల్లా పరిషత్ హై స్కూల్ నందు, అంగన్వాడి సెంటర్ల నందు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం తలపెట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్రలో భాగంగా స్వచ్ఛమైన గాలి కోసం పొల్యూషన్ తగ్గించడంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. సోలార్,సైక్లింగ్, ఎలక్ట్రికల్ వాహనాలు వాడకాలవల్ల పొల్యూషన్ తగ్గించవచ్చు అన్నారు. జడ్డంగిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర మానవాళి మనుగడకు చెట్లు జీవనాధారం చెట్లు నాటండి! వాటిని సంరక్షించండి- టిడిపినాయకులు గణజాల తాతారావ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు, శాసనసభ్యురాలు శిరీష భాస్కర్ ఆదేశాల మేరకు ఈ రోజు స్వర్ణ ఆంధ్రా -స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం మండలం లోని జడ్డంగిలో సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మండల సొసైటీ అధ్యక్షుడు గణజాల తాతారావ్ స్థానిక ఎలిమెంటరీ స్కూల్ ఆవరణలో మొక్కలు నాటి తదనంతరం మాట్లాడుతూ మొక్కలు ప్రతీ ఒక్కరూ నాటే విధానం వారి జీవితంలో భాగంగా చేసుకోవాలని, అవి చెట్లు అయ్యి మానవ మనుగడకు ఎన్నో విధాలుగా ఉపయోగపడతాయని, బాలబాలికలు ప్రతీ పుట్టినరోజుకు అదే విధంగా ప్రతీ పండుగ, పంక్షన్ కు విధిగా మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలన్నారు.అంతే కాకుండా వాటిని సంరక్షించే భాధ్యత తీసుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల మూడో శనివారం పిలుపునిచ్చిన ఇంధన పొదుపు కార్యక్రమం సైకిల్ ర్యాలీ చేస్తూ నినాదాలతో మెయిన్ రోడ్, ముఖ్య కూడలి ల నందు నిర్వహించడం జరిగింది.ఇంధన పొదుపు ద్వారా డబ్బు ఆదా తో పాటు కాలుష్యరహితంగా ఉంటుందన్నారు. ప్రతీ పనికి ఇంధన వాహనాల వాడకం వాడడం తగ్గించి నడక, సైక్లింగ్ చేయడం వల్ల ఆరోగ్యం గా ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బడుగుల జ్యోతి, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, ఎంపీటీసీ గొల్లపూడి పెద్దిరాజు, ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావు, ఎంఈఓలు సత్యనారాయణ దొర, సూరయ్య రెడ్డి, హెచ్ఎం ఆదిలక్ష్మి, మండల తెలుగుయువత అధ్యక్షుడు బారంగి అనుదీప్, ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**- పాల్గొన్న తహశీల్దార్ వెంకటలక్ష్మీ**



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం తహశీల్దార్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతీ నెల 3వ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా తహశీల్దార్ కార్యాలయం, చుట్టు ఉన్న పరిసరాలను రెవెన్యూ సిబ్బంది పరిశుభ్రం చేసారు. ఈ సందర్భంగా తహశీల్దార్ తెలుపుతూ మూడవ శనివారం స్వచ్ఛ గాలి, ఆరోగ్యమైన జీవనం థీమ్‌తో ఈ వారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఆమె తెలిపారు. దీనికి ముందుగా స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిటి లక్ష్మీకుమారి, సర్వేయర్ దేముడు, సీనియర్ అసిస్టెంట్ రమణ, వీఆర్వోలు, వీఆర్ఎలు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైభోగం వాడపల్లి వెంకటేశ్వరుని బ్రహ్మోత్సవం






**- ఘనంగా ముగిసిన బ్రహ్మోత్సవాలు**
**- చక్రస్నాన మహోత్సవం పాల్గొన్న భక్తజనం**
**- భక్తజనంతో పోటెత్తిన వెంకన్న ఆలయం**
**- వాడపల్లి ఆలయంలో మంత్రి సుభాష్, ఎమ్మెల్యే బండారు పూజలు**

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం సాయంత్రం భక్తుల జయ జయధ్వానాలు, మంగళ హారతులు, గోవింద నామ స్మరణ మధ్య చక్రస్నానం కార్యక్రమంతో వైభవంగా ముగిసింది. ఆఖరి రోజు ఉత్సవాలలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యనందరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్నాపన తిరుమంజనం అనంతరం స్వామివారికి పవిత్ర స్నానాలు చేయించగా అధిక సంఖ్యలో భక్తులు హాజరై శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామిని దర్శించుకుని గౌతమీ గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అర్చక స్వాములు ధ్వజారోహణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం మహా శాంతి హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు పండితులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యుల నేతృత్వంలో కమనీయంగా జరిగాయి. ఉదయం విష్వక్సేనపూజ, పుణ్యాహవచనము, మహాశాంతి హోమము, మహపూర్ణాహుతి, అవభృధ స్నానము (చక్రస్నానము), ధ్వజావరోహణ, నీరాజన మంత్రపుష్పములు, తీర్ధ ప్రసాద వితరణ, సాయంత్రం విష్వక్సేన పూజ, పుణ్యాహవచనము, మహదాశీర్వచనము, ఏకాంత సేవ, నీరాజన మంత్రపుష్పములు, తీర్ధ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను అర్చకులు వైభవంగా నిర్వహించారు. మంత్రి సుభాష్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను అని అన్నారు. వాడపల్లి వెంకన్న ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తాను అని అన్నారు. ఇప్పటివరకు రద్దు చేసిన అర్జిత సేవలు అన్నిటిని ఆదివారం నుండి పునఃప్రారంభించనున్నట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యా నందరావు కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. యువనాయకులు బండారు సంజీవ్, సచిన్‌లు సతీ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సంవత్సరం బ్రహ్మోత్సవాలు గత సంవత్సరాల కంటే మరింత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించామని, పుష్పాలంకరణ, విద్యుత్ దీపాలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి, తిరుమల తరహాలో నిర్వహించిన వాహనసేవలు భక్తులకు అద్భుతమైన ఆధ్యాత్మికానందాన్ని అందించాయి అన్నారు. అలాగే వాడపల్లి అభివృద్ధి స్వామివారి సంకల్పంతోనే సాధ్యమైంది, ఈ అభివృద్ధిలో భాగస్వామి కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను, తిరుమల తరహాలో వాడపల్లి అభివృద్ధి చెందే దిశగా చర్యలు కొనసాగుతాయని, మరికొన్ని సంవత్సరాల్లో వాడపల్లి మరింత అభివృద్ధి చెందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను వాడపల్లికి విచ్చేసి స్వామివారిని దర్శించుకోవాలని కోరడం జరుగుతుందని తెలిపారు. బ్రహ్మోత్సవాల నిర్వహణలో అహర్నిశలు శ్రమించిన దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు, ఆలయ అర్చకులు, సిబ్బంది సేవలను ఎమ్మెల్యే ప్రశంసించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమగ్ర ఏర్పాట్లు చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. వాడపల్లి ఆలయం తిరుమల తరువాత భక్తుల ప్రాధాన్యత పొందుతున్నదని భవిష్యత్తులో మరింత సౌకర్యాలు, మౌలిక వసతులు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, కూటమి నాయకులు ముదునూరి రాంభద్రరాజు,ముళ్ళపూడిభాస్కరరావు, పి.ఎస్.రాజు,ముక్కవిల్లి శ్రీరామచంద్రమూర్తి, వాకలపూడి వెంకటకృష్ణారావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# స్త్రీ లేనిదే సృష్టి లేదు




**- బాలిక విద్యకు కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం**
**- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి**
**- విద్యతోనే విజ్ఞానం.. మహిళలతోనే మంచి సమాజం**
**- అంతర్జాతీయ బాలికా దినోత్సవం ముగింపు సభలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్**

**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** నేటి ఆధునిక ప్రపంచంలో స్త్రీ అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని, అలాగే బాలికా విద్యకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. రామచంద్రపురంలో డాక్టర్ చెలికాని రామారావు స్మారక భవనంలో ఐసిడిఎస్ సిడిపిఓ వి.వి.వరహాలక్ష్మి అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ బాలిక దినోత్సవం ముగింపు, 8వ రాష్ట్రీయ పోషణ మాసం ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలిత అంతర్జాతీయ బాలిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ..స్త్రీ లేనిదే సృష్టి లేదని, కుటుంబాన్ని చక్కదిద్దడంలో మహిళలు పోషించే పాత్ర వర్ణించలేనిదన్నారు. భూదేవి అంత ఓర్పు, సహనం కలిగిన స్త్రీ మూర్తిలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. బాలికలు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణిస్తుండడం శుభపరిణామం అన్నారు. దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపది ముర్ము, అంతరిక్ష యానం చేసిన సునీత విలియమ్స్ లను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తల్లి/ తండ్రి లేని 125 మంది విద్యార్థులను సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా దత్తత తీసుకొని వారికి ఉద్యోగం వచ్చేవరకు చదివిస్తున్నామన్నారు. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సహకారంతో అనారోగ్యంతో బాధపడే వారికి కార్పొరేట్ ఆసుపత్రిలో సైతం వైద్యం అందేలా కృషి చేస్తున్నామన్నారు. ఆరోగ్యపుఅలవాట్లు, జీవనశైలి అలవరచుకోవడం ద్వారా మంచి ఆరోగ్యం పొందవచ్చునన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ రాజు లు మాట్లాడుతూ బాలికలు పోషకాహారం తీసుకుని శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని అన్నారు. విద్యను మించిన ఆయుధం మరొకటి లేదని, ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాని సాధనకు కృషి చేయాలని సూచించారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిష్వంతరాయ్ మాట్లాడుతూ మహిళలు నింగి నుంచి నేల వరకు దేశాన్ని పాలించే స్థాయికి ఎదగడం ఆనందకరమన్నారు. అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేయించారు.

సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సీమంతం

సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలైన 10 మంది మహిళలను ఆ ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా ఘనంగా సీమంతం చేశారు. చీరలు, గాజులు, పళ్ళు అందించి నిండు మనసుతో దీవించారు. అనంతరం బాల్య వివాహాలు నిషేధం తదితర అంశాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలైన వారికి ముఖ్యఅతిథి వాసంశెట్టి సత్యం, చైర్ పర్సన్ శ్రీదేవి, కమిషనర్ రాజు, సిడిపిఓ వరాహ లక్ష్మి తదితరుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవెల్లి శివ, మేడిశెట్టి సూర్యనారాయణ, చందమామ వాసు, కంచుమర్తి బాబురావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యోగ భారత్ ఫౌండేషన్ కాకినాడ నూతన కార్యవర్గం

**- ప్రకటించిన చైర్మన్ జ్యోతుల నాగేశ్వరరావు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** యోగా భారత్ ఫౌండేషన్ (వైబిఎఫ్) కాకినాడ జిల్లా కార్యవర్గాన్ని ఫౌండేషన్ చైర్మన్, 'యోగ రత్న' అవార్డు గ్రహీత జ్యోతుల నాగేశ్వరరావు ప్రకటించారు. కాకినాడలో శనివారం జరిగిన సమావేశంలో కార్యవర్గ వివరాలను వెల్లడించారు. గౌరవ అధ్యక్షుడిగా కెవికె కిషోర్, అధ్యక్షుడిగా జొన్నకూటి అప్పారావు, ఉపాధ్యక్షురాలుగా సూర్యకుమారి, ప్రధాన కార్యదర్శిగా పైన్ని సూర్యనారాయణ, కార్యదర్శిగా జేఎస్ఎన్ మూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కాశీ మనోహర్, విజయలక్ష్మి నియమితులయ్యారు.అలాగే, జాయింట్ సెక్రటరీగా విజయదుర్గ, కోశాధికారిగా శైలజ నవీన్‌తో పాటు కార్యవర్గ సభ్యులుగా డి.రామం, ఎన్ చైతన్య, కె.వి.శేఖర్ బాబు, వి నాగరాజు నియమితులయ్యారు. నూతనంగా ఏర్పాటైన వైబిఎఫ్ కార్యవర్గాన్ని యోగ భారత్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు ఎ. రామ్మోహన రావు, ఉపాధ్యక్షురాలు టీ.ఎస్. మహారాణి, ప్రధాన కార్యదర్శి ఎస్సార్ సుకుమార్, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు జె.శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు టీ.శ్రీహరి అభినందించారు.

## ఏజెన్సీలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చర్యలు

**- ఐటీడీఏ పివో స్మరణ్ రాజ్**




**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం డివిజన్ పరిధిలో పర్యాటక ప్రాంతాలను గుర్తించి, అభివృద్ధి చేయుటకు చర్యలు చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ తెలిపారు. రంపచోడవరం మండలం ఐ.పోలవరం, బీరంపల్లి, గంగవరం మండలం పెద్దఅడ్డపల్లి తదితర గ్రామాల్లో ప్రాజెక్ట్ అధికారి పర్యాటక ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ రంపచోడవరం డివిజన్ పరిధిలోని కొన్ని గ్రామాలు పర్యాటక ప్రాంతాలకు అణువుగా ఉన్నాయని, ఆయా ప్రాంతాలలోని కొన్ని ముఖ్యమైన ప్రదేశాలు ఎంపిక చేసి పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందితే యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు ఏర్పాటు చేసుకోవచ్చునన్నారు. అదేవిధంగా అడ్డతీగల మండలం వేటమామిడి గ్రామ సభలో ప్రాజెక్ట్ అధికారి పాల్గొన్నారు. ముందుగా గ్రామ సమస్యలు తెలుసుకున్నారు. వేటమామిడి గ్రామంలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని, డ్రైనేజీ ఏర్పాటు చేయాలని, పూర్తిస్థాయిలో త్రాగునీరు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ప్రాజెక్ట్ అధికారి దృష్టికి తీసుకురాగా ప్రాజెక్ట్ అధికారి వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో సంప్రదించి సమస్యలు పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రాజెక్ట్ అధికారి వెంట తసిల్దార్లు బాలాజీ, దొరకయ్య, అడ్డతీగల మండల పరిషత్ అధ్యక్షు రాఘవ, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ. శ్రీనివాసరావు, మండల సర్వేయర్ లక్ష్మణ్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సిహెచ్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## నూతన జీఎస్టీ విధానంతో సామాన్య ప్రజలకు ఊరట

**- శాసనసభ్యులు వనమాడి కొండబాబు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఎన్డీయే కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జీఎస్టీ విధానంతో సామాన్య ప్రజలకు ఊరట కలుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమడి కొండబాబు పేర్కొన్నారు. శనివారం స్థానిక 17,18,19 డివిజన్ల నందు ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సూపర్ జిఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపర్ జిఎస్టీ - సూపర్ సేవింగ్స్ కరపత్రాలు అందచేసి, జిఎస్టీ నూతన సంస్కరణల ద్వారా చేకూరె ప్రయోజనాలను కొండబాబు వివరించారు. కార్యక్రమంలో మల్లిపూడి వీరు, బొడ్డు శివాజీ, చొక్కా గిరి, చింతపల్లి తాతారావు, యండమూరి చంద్రరావు, వాసుపల్లి మల్లి, బ్రమస్వామి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.